సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మాచారెడ్డిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మాచారెడ్డి/బీబీపేట్/రామారెడ్డి/రాజంపేట్/ భిక్కనూరు, ఆగస్టు 16 : మాచారెడ్డి, పాల్వంచ మండల కేంద్రాలలో శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు శ్వేత, జయంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు వెంకట్ రెడ్డి, సురేశ్, అనిల్, బాల్‌రాజు తదితరులు ఉన్నారు. బీబీపేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, లబ్ధిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అన్నారంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో రాజేశం, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు గంగారెడ్డి, బీజేపీ రాజంపేట గ్రామ అధ్యక్షుడు రాము, నాయకులు పాల్గొన్నారు. భిక్కనూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ధరణి ఆపరేటర్ల వినతి

రాజంపేట్, ఆగస్టు 16 : ధరణి ఆపరేటర్ల ఆరు నెలల వేతనాన్ని చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ఎఫ్‌టీఎస్ ధరణి ఆపరేటర్లు శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆపరేటర్లు మహేశ్, గణేశ్, వంశీ పాల్గొన్నారు.

అమరనాథ శివలింగం ప్రారంభం

కామారెడ్డి, ఆగస్టు 16 : జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న రోటరీ క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారు శ్రావణమాసం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమరనాథ శివలింగాన్ని శుక్రవారం ప్రారంభించారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూ ప్రియ దంపతులు శివలింగాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అమర్‌నాథుని దర్శనం ఈ నెల 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మూడు జిల్లాల రీజినల్ ఇన్‌చార్జి రాజయోగిని బ్రహ్మకుమారి జయ, ఓం శాంతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి

నిజాంసాగర్, ఆగస్టు 16 : ప్రమాదవశాత్తు కుంటలో జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని అచ్చంపేట గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మహ్మద్ బాబు(21) గురువారం గేదెలు మేపడానికి వెళ్లాడు. అచ్చంపేట శివారులో ఉన్న గంగసాని కుంటలో ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుడి తండ్రి మహబూబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుధాకర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బిచ్కుంద, ఆగస్టు 16: బిచ్కుంద 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ పవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలవారి మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఈవీఎం గోదాంను సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి, ఆగస్టు 16 : జిల్లా కేంద్రంలో రెండు ఈవీఎం గోదాంలను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోదాం తాళాలను తీయించారు. గోదాంలోని చెడిపోయిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఈవీఎంలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈవీఎంలను, ఈసీఎల్, బెంగళూర్, బెంక్, బీహెచ్ఎల్ కంపెనీలకు పంపుతామని ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవోలు రఘునాథరావు, ప్రభాకర్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్‌కుమార్, అనిల్ కుమార్, ప్రియదర్శిని, రాజకీయ పార్టీ ప్రతినిధులు నిరంజన్, ఖాసీ తదితరులు పాల్గొన్నారు.

గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

భిక్కనూరులో క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న సమచార హక్కు చట్టం ప్రతినిధి రవీందర్

భిక్కనూరు, ఆగస్టు 16 : మండల కేంద్రంలోని క్రీడాకారులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ముదిరాజ్ వాలీబాల్ కిట్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, రోహిత్ అంజూసింగ్, సాగర్ వంశీ, భరత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దవాఖానల్లో సేవలు నిలిపివేత

కామారెడ్డి, ఆగస్టు 16 : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 6 నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు దవాఖాన సేవలు నిలిపివేస్తున్నట్లు కామారెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రమణ, కార్యదర్శి డాక్టర్ అరవింద్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోల్‌కతాలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థినిపై లైంగికదాడి చేసి చంపిన ఘటనకు నిరసనగా దవాఖానలో సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వైద్యులు ఒక్కరోజు తమ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అత్యవసర సేవలు మాత్రమే అందిస్తామని తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

కుటుంబసభ్యుల కోసమే కాంగ్రెస్‌లో చేరిక

బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు షేక్ జుబేర్

బాన్సువాడ, ఆగస్టు 16 : కుటుంబసభ్యుల కోసమే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ విమర్శించారు. బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉంటే అండగా ఉండాలని చెప్పిన పోచారం ఎవరికీ చెప్పకుండా కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. తమకు చాలా మంది కార్యకర్తలు ఫోన్ చేస్తున్నారని మేమంతా బీఆర్ఎస్‌లో ఉన్నామని, కాంగ్రెస్‌లో చేరలేదని చెబుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని గతంలో పోచారమే చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించడం సురేందర్‌రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. దమ్ముంటే పోచారం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ బీ ఫాంపై గెలువాలని సవాల్ విసిరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేశ్, చాకలి సాయిలు, ఆరీఫొద్దీన్, గంగారాం, గౌసుద్దీన్, సయ్యద్ జావిద్, ఫేరోస్ ఖాన్, మహేశ్, రమేశ్ యాదవ్, ఆమేర్, విఠల్, నాగరాజు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

ఇబ్రహీంపేట్ తండా సమీపంలో సైడ్‌వాల్ లేక ప్రమాదకరంగా మారిన నిజాంసాగర్ ప్రధాన కాలువ బ్రిడ్జి

బాన్సువాడ రూరల్, ఆగస్టు 16 : బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ తండా సమీపంలో ఉన్న నిజాంసాగర్ ప్రధానకాలువపై బ్రిడ్జి ప్రమాద కరంగా మారింది. సైడ్‌వాల్ కూలిపోవడం తో బ్రిడ్జి గుండా వేళ్లేవారికి, పశువులకు ప్రమా దం పొంచి ఉంది. ఈ బ్రిడ్జి గుండా నిత్యం రైతులు పంట పొలాలకు వెళ్తుంటారు. ఇబ్రహీంపేట్, ఇబ్రహీంపేట్ తండాకు చెందిన పశువులు అడవికి ఈ బ్రిడ్జి గుండానే వెళ్తుంటాయి. సైడ్‌వాల్ కూలిపోవడంతో రైతులు, పశువులకు ప్రమాదం పొంచి ఉంది. దీనికి తోడు బ్రిడ్జిపై మొక్కలు పెరిగి వృక్షాలుగా మారడంతో అక్కడక్కడ పగుళ్లు వచ్చాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జిపై పెరిగిన మొక్కలను తొలగించి సైడ్‌వాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రధాని వాజ్‌పేయ్‌కి నివాళి

నస్రుల్లాబాద్‌లో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

లింగంపేట/నస్రుల్లాబాద్, ఆగస్టు 16: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతిని లింగంపేటలో శుక్రవారం నిర్వహించారు. వాజ్‌పాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల కో-ఆర్డినేటర్ దత్తురాం, నాయకులు బొల్లారం సాయిలు, బాలయ్య, వెంకటి, కృష్ణ, పోశయ్య తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిలు, నాయకులు యాదగిరి గౌడ్, గంగాధర్, మల్లేశ్, గోపి పాల్గొన్నారు.

ఆదర్శ యువజన సంఘ కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ రూరల్, ఆగస్టు 16 : మండలంలోని బోర్లం క్యాంపు ఆదర్శ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట గిరి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కొండ వంశీదత్తు, ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, కోశాధికారిగా సంజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా కపిల్, హరికృష్ణ, విజయ్, గంగాచరణ్, భానుప్రసాద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ సభ్యులు ఆంజనేయులు, సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి ఆనంద్, సంఘం సభ్యులు గంగాధర్, సంజీవ్, ప్రవీణ్‌కుమార్, దత్తురాం, షబ్బీర్, భాస్కర్, ఖయ్యూం, అల్తాఫ్, హజీమియా, బాలు, కొండ దత్తు, బాలాజీ పాల్గొన్నారు.

బస్వాయిపల్లిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

తొట్టిలో నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తున్న అధికారులు

నస్రుల్లాబాద్, ఆగస్టు 16 : మండలంలోని బస్వాయి పల్లి గ్రామంలో అధికారులు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. నిలిచిన నీటిని తొలగింపజేయించారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాధులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఎంపీవో సూర్యకాంత్, గ్రామ కార్యదర్శి, ఆరోగ్య కార్యకర్త, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో పోలీసు, ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

కొత్తాబాది తండాలోని మక్క పంటలో తనిఖీ చేస్తున్న పోలీసులు

గాంధారి, ఆగస్టు 16: నిషేధిత గంజాయి సాగును అరికట్టడానికి ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని పలు తండాల్లో పోలీసు, ఎక్సైజ్ శాఖలకు చెందిన వంద మంది శుక్రవారం తనిఖీ నిర్వహించారు. మండలంలోని నేరల్, చద్మల్, బీర్మల్, కొత్తాబాది, గుజ్జల్, సోమారం, గొల్లాడీ తండాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా తండాల్లోని అనుమానితుల ఇండ్లతోపాటు, గుట్ట ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న మక్కజొన్నలో గంజాయిని అంతర్‌పంటగా సాగు చేస్తున్నారనే అనుమానంతో తనిఖీలు చేపట్టారు. ఏపుగా పెరిగిన మక్కజొన్నను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. నిషేధిత గంజాయిని ఎవరైనా సాగు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీల్లో సదాశివనగర్, ఎల్లారెడ్డి సీఐలు సంతోష్ కుమార్, రవీందర్‌నాయక్, ఎస్సైలు ఆంజనేయులు, రంజిత్, ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్, ఎస్సై గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బీరయ్య(ఫైల్)

లింగంపేట, ఆగస్టు 16: మండలంలోని మాలపాటి గ్రామానికి చెందిన కడల బీరయ్య (51) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో బీరయ్య గురువారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడికి భార్య దుర్గవ్వ, ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

జడ్పీ సీఈవో చందర్‌నాయక్

విద్యార్థినులకు సిద్ధం చేసిన వంటను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చందర్‌నాయక్

రామారెడ్డి, ఆగస్టు 16: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని జడ్పీ సీఈవో చందర్‌నాయక్ సూచించారు. సదాశివనగర్ మండలంలోని మర్కల్ మల్లన్నగుట్ట వద్ద ఉన్న మహిళా గురుకుల డిగ్రీ కాలేజీని ఆయన శుక్రవారం సందర్శించారు. వంట గదిలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించారు. కేర్ టేకర్‌తో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ శోభారాణితో కలిసి కాలేజీ ఆవరణలో మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సతీశ్‌యాదవ్, ఎంపీవో సురేందర్‌రెడ్డి, ఏపీవో మధు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో అన్నాబాహూసాతే జయంతి

సాతే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, ఆగస్టు 16: మద్నూర్‌లో అన్నాబాహూసాతే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సోనాలా చౌరస్తాలో ఉన్న సాతే విగ్రహానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయుల జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని, వారు చూపిన మార్గంలో నడవాలని ఆయన యువతకు సూచించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆకతాయిల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

లింగంపేట, ఆగస్టు 16: ఆకతాయిల పట్ల మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం సభ్యులు సూచించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో ఆకతాయిలు అనుచితంగా వ్యవహరిస్తే 100, 1010 నంబర్లకు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిపై చర్యలు తీసుకుంటారన్నారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ ఎలాంటి సమాచారం ఇవ్వొద్దని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగాయని, వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రీనివాస్, సుప్రజ, స్థానిక పోలీస్ సిబ్బంది శంకర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి పొగలు

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేపడుతున్న ట్రాన్స్‌కో సిబ్బంది

ఎల్లారెడ్డి, ఆగస్టు 16: పట్టణంలోని సీఎస్ఐ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శుక్రవారం పొగలు వచ్చాయి. సమాచారం అందుకున్న ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించారు. ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతు పనులు చేపట్టారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన విద్యుత్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★GANGJYA GANGADHAR S/o. GANGJYA MALLAIAH R/o. 1-21-73, Housing board colony, Armoor, Nizamabad Dist, T.S. have changed my surname /Name as REGULLA GANGADHAR S/o. REGULLA MALLAIAH
NTZ-340247

CHANGE OF NAME

★GANGJYA LAXMI W/o. GANGJYA GANGADHAR R/o. 1-21-73, Housing board colony, Armoor, Nizamabad Dist, T.S. have changed my surname/Name as REGULLA LAXMI W/o. REGULLA GANGADHAR
NTZ-340247

CHANGE OF NAME

★GANGJYA VARSHINI W/o. GANGJYA NARESH R/o. 1-21-73, Housing board colony, Armoor, Nizamabad Dist, T.S. have changed my surname/Name as REGULLA VARSHINI W/o. REGULLA NARESH
NTZ-340247

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

కామారెడ్డి సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

లింగంపేటలో..

నాగిరెడ్డిపేటలోని కోదండరామాలయంలో..

కామారెడ్డి/ బీబీపేట/ లింగంపేట/ ఎల్లారెడ్డి/ మద్నూర్/ పెద్దకొడప్‌గల్, ఆగస్టు 16: జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాల్లో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కామారెడ్డిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అర్చకుడు కన్నయ్య ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులకు పసుపు, కుంకుమ, ప్రసాద వితరణ నిర్వహించారు. లింగంపేట, ఎల్లారెడ్డి, మద్నూర్, బీబీపేట, పెద్దకొడప్‌గల్ తదితర మండలాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. లింగంపేట వేంకటేశ్వర కల్యాణ మండపంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని చేపట్టారు. వేదబ్రాహ్మణుడు సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మ వారికి ప్రత్యేకంగా అలంకరించి, తొమ్మిది రకాల ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించారు. మద్నూర్‌లోని గంగిశెట్టి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రామ్, మహేశ్ మహరాజ్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. నిర్వాహకులు డాక్టర్ రమణ, గంపల్ గంగాధర్, కృష్ణాగౌడ్, నాందేవ్‌మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేటలోని కోదండరామాలయంలో నిర్వహించిన వ్రతాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో యూనిఫామ్‌ల విక్రయాలు

- తల్లిదండ్రులకు అదనపు భారం
- పట్టించుకోని అధికారులు

గాంధారి, ఆగస్టు 16: ప్రైవేటు పాఠశాలల ఆగడాలు రోజురోజుకూ మితిమీరుతున్నాయి. వారి ధన దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. ఇప్పటికే అధిక ఫీజులు వసూలు చేయడంతోపాటు పాఠ్య పుస్తకాలను పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారు. ఈసారి కొత్త దందాకు తెరలేపాయి. గాంధారిలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పుడు యూనిఫామ్స్ కూడా విక్రయిస్తున్నారు. కొన్ని యాజమాన్యాలు తాము సూచించిన దుకాణంలోనే కొనుగోలు చేయాలని ఆర్డర్ వేస్తున్నాయి. బట్టలు, చెప్పుల దుకాణాల యాజమాన్యాలతో కుమ్మక్కై అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పాఠశాలల్లో స్కూల్ యూనిఫామ్స్‌ను, మరో ప్రాంతంలో గదిని అద్దెకు తీసుకొని బూట్లు విక్రయిస్తున్నారు. ఇటీవల పండ్రాగస్టు ఉండడంతో అందరూ తప్పనిసరిగా వాటిని కొనుగోలు చేశారు. ఈ విషయమై గాంధారి ఎంఈవో వెంకటేశంను వివరణ కోరగా.. ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ డ్రెస్సులు, బూట్లు విక్రయిస్తున్న విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.